ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267


## కొయ్యూరు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పుస్తకాల పంపిణీ

### హాజరైన సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలు కొండ రాజమ్మ

**మల్హర్, ప్రత్యక్ష సాక్షి**

మండలంలోని కొయ్యూరు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలు, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు వేల్పుల మహేందర్, యూత్ ఉపాధ్యక్షుడు అశోక్, పెరమండ్ల మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ మమత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయురాలు శాంతిలత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


సంపుటి : 15 సంచిక : 301 శనివారం 20-06-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


# ప్రజా ప్రభుత్వంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు..

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి అడ్లూరి..





**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల**

ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం గోవిందుపల్లి గ్రామంలో మంత్రి పర్యటించారు.

ఈ సందర్భంగా గ్రామంలో ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని మంత్రి దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. గ్రామంలో రేవేళ్ల లావణ్య శ్రీధర్ దంపతులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పేద ప్రజల స్వంతింటి కల నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసిన మంత్రి అడ్లూరి రాహుల్ గాంధీ గారికి శుభాకాంక్షలు తెలిపారు.

**విగ్రహ ఆవిష్కరణ చేయడం అదృష్టం..** శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో సహస్ర లింగాల దేవాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి గారితో పాటు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అడ్లూరి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి వారి విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు కరువు కాటకాలు రాకుండా చూడాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు.

ఈసందర్భంగా పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగభూషణం జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ గారికి, జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ నాగభూషణం గారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, ఆడువాల జ్యోతి, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల జోలికి వస్తే ఊరుకోం..

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

కాజీపేట మండల కేంద్రంలోని రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ శుక్రవారం రోజున నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేను ప్రభుత్వ ఉద్యోగి బిడ్డను నాకు ఉద్యోగులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ ఇబ్బందులు తెలుసు, మీలో ఒక కుటుంబ సభ్యుడిగా మీకు తోడు ఉంటా నాడు నేను, కడియం శ్రీహరి రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్ కోసం స్థలం ఇస్తామని, ఇప్పిస్తామని మాట ఇచ్చాం. రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆఫీస్ ఏర్పాటు నకు కృషి చేశా, నా వంతు తోడ్పాటునందించా. అన్ని సంఘాలకు, అసోసియేషన్స్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియ న్లకు కార్యాలయాల ఏర్పాటు నకు కృషి చేశా. నేను సమయం సందర్భం బట్టి స్పందిస్తా. వైఎస్ఆర్ నగర్ స్థానిక ప్రజల సమస్య నాకు తెలుసు. ప్రెస్ మిత్రుల ముందు మాట ఇస్తున్నాం పేదల కోసం పోరాడుతా. పేదలకు న్యాయం దక్కే వరకు పోరాడుతా. ఈ రోజు దొంగే దొంగ అన్నట్టు నా మీద ఆరోపణలు చేస్తు న్నారు.

భద్రకాళీ ఆలయ మాఢ వీధులకు కేసీఆర్ ని ఒప్పించి 30 కోట్ల నిధులు తెచ్చాం. నేను ఏ నాడు భద్రకాళీ ఆలయ మాఢ వీధుల గురించి చెరబండ రాజు కాలనీ వాసుల గుడిసెలను తొలగించ మనలేదు. చిత్తశుద్ధి ఉంటే చెరబండ రాజు కాలనీ వాసులకు పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలంలో పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఇక్కడి వైఎస్ఆర్ నగర్ గుడిసెవాసుల కోసం మాజీ కార్పొరేటర్ సదానందం కృషి చేశారు. నా 20 ఏండ్ల ప్రజా జీవితంలో ఏ ఒక్క గుడిసె కూల్చలేదు. పేద ప్రజల జోలికి ఎవరిని రానివ్వ లేదు. సామాన్యుల పక్షాన నిలిచా. నేను ఎవరి విమర్శిం చేందుకు రాలేదు.. ఎవరికి వారే ఆత్మ విమర్శ చేసుకోవాలి ప్రజా క్షేత్రం నుంచి తప్పుకునే వాడు కాదు, వినయ్ భాస్కర్. ప్రజా సమస్యలు పరిష్కరించే వరకు ప్రజలతో కలిసి పోరాడుతా. కోర్టులను గౌరవిస్తూనే పేదల పక్షాన నిలబడతా, కాపాడుతా పోరాడుతా.

నేను ఎల్లప్పుడూ అణగారిన వర్గాలకు అండగా నిలిచా. నాపై అసత్య ప్రచారాలు, అవినీతి ఆరోపణలు చేసిన వారే ఎన్ఐటీ పక్కన ఉన్న స్థలాన్ని కబ్జా చేశారు. ఇక్కడ కాజీపేట లో నా హయాంలో ఐటీఐ కళాశాల ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగింది, మరి ఇప్పుడు ఆ కాలేజీ ఎక్కడ ఉంది. అభివృద్ధి కి అడ్డుకాదు,మీ సంపాదన కోసం పేదలకు అన్యాయం చేస్తాను అంటే ఊరుకోబోము. కచ్చితం గా పేదల కు అండగా ఉంటాం, న్యాయపరంగా పోరాడుతాం. అధికారం లోకి వచ్చేందుకు 420 హామీలు, 6 గ్యారంటీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదు. ప్రశ్నించే, పోరాడే నాపై కేసులు పెడుతున్నారు, నాకు కేసులు, పోరాటాలు కొత్తకాదు. పేదల పక్షాన, బాధితులకు బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, గులాబీ శ్రేణులు అండగా ఉంటారు

# అందరం కలిసి నియోజక వర్గంలో అవినీతిని తగ్గిద్దాం..

## మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

గ్రామాల అభివృద్ధి పై సర్పంచుల దగ్గరి నుండి ప్రతిపాదనలు తీసుకొని వారికి రూపాయి ఖర్చు లేకుండా అభివృద్ధి పనులకు అనుమతు లు తెచ్చి, నేనే ఆ పనులకు సంబందించిన మంజూరు పత్రాలను పంపిణి చేస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని 7మండలాలలోని వివిధ గ్రామాలలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబందిం చి సుమారు 13 కోట్ల విలువైన ఈ.జీ.ఎస్ మరియు ఎస్.డి. ఎఫ్ నిధుల మంజూరు పత్రాలు అలాగే పలు గ్రామాలకు సంబందించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులకు, లబ్ధిదారులకు పంపిణి చేశారు. 74 గ్రామాలలో 103పనులకు 8కోట్ల 55లక్షల విలువైన ప్రొసీడింగ్స్ మరియు 87మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 4కోట్ల 35లక్షల విలువైన సాంక్షన్ ప్రొసీడింగ్స్ ను లబ్ధి దారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకేసారి 13కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు మంజూరు పత్రాలు పంపిణి చేసుకోవడం చాలా సంతోషంగా ఉ ందని అన్నారు. సర్పంచ్ లకు ఎలాంటి ఇబ్బందులు, అవినీతి కి ఆస్కారం ఉండవద్దని తానే స్వయంగా పనులు మంజూరు చేయించినట్లు తెలిపారు. మంజూరు అయిన పనులను ఎక్కడ అవినీతికి అవకాశం ఇవ్వకుండా పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధు లుగా మన ప్రజలు నమ్మకం పెట్టుకున్నారని నేనైనా, సర్పంచులు అయిన బాధ్యతగా, జవాబుదారిత నంగా పని చేయాలనిఅన్నారు. నా స్థాయిలో నేను ఒక్క లంచం తీసుకోకుండా పని చేస్తున్నాని మీరు స్థాయిలో అంతే నిజాయితీగా పని చేయాలని తెలిపారు. గ్రామాలలో సమస్యలను గుర్తించి ప్రజల అవసరాలను తెలుసుకొని అందుకు అనుగుణంగా పనులు చేయాలని వెల్లడించారు. పని చేసే అవకాశాన్ని సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ప్రజల మర్యాద పూర్వకంగా మాట్లాడాలని, వారి కష్ట సుఖాలలో భాగస్వాములు కావాలని సూచించారు. మనందరం కలిసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో సాధ్యమై నంత వరకు అవినీతిని తగ్గిద్దామని పిలుపునిచ్చారు. మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, ఇప్పుడు రెండో విడతలో 2000వేల ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని తెలిపారు. మొదటి విడతలో పూర్తి స్థాయిలో మంజూరు చేసుకున్నామని అన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొదటి స్థానంలో రాష్ట్రంలో 3వ స్థానంలో ఉన్నామని వెల్లడించారు. నియోజక వర్గంలోని ఏ గ్రామానికి వెళ్లిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ సాయంతో ఎంతో చక్కగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్నారని, ఆ ఇండ్లను చుస్తే కడుపు నిండుగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, హన్మకొండ, జనగామ జిల్లాల హౌసింగ్ పిడిలు, ఎంపిడివోలు, ఇతర అధికారులు, పాల్గొన్నారు

# డీసీసీ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

## డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు






**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, బలహీన వర్గాల హక్కు ల కోసం నిరంతరం పోరాడుతు న్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కొనియాడారు. హనుమ కొండలోని డీసీసీ కార్యాల యంలో రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశ రాజకీయాల్లో ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించిందన్నారు. ద్వేష పూరిత రాజకీయాలకు వ్యతిరేకంగా, దేశ ప్రజలను ఏకం చేసేందుకు ఆయన పడిన శ్రమ అమూల్యమైనదని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తు లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ప్రజల కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు. రాహుల్ గాంధీ నాయకత్వం లో తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవు తుందని, కూడా చైర్మన్, డిసిసి అధ్యక్షుడు ఇనగాల ధీమా వ్యక్తం చేశారు.

# మెట్‌పల్లిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మారుద్దాం : మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మున్సిపల్ కార్యాలయంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ కిరాణా షాపుల యజమానులతో మున్సిపల్ అధికారుల సమావేశం జూలై 31 వరకు గడువు కోరిన వ్యాపారస్తులు మెట్‌పల్లి పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని కిరాణా షాపుల యజమానులతో మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఒక ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని ప్లాస్టిక్ కవర్ల వల్ల రాబోయే తరాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పట్టణంలోని వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమన్నారు. ఈ క్రమంలోనే తమ వద్ద ఉన్న ప్లాస్టిక్ నిల్వలను క్లియర్ చేసుకునేందుకు జూలై 31వ తేదీ వరకు సమయం కావాలని వ్యాపారస్తులు కోరగా అధికారులు ఇందుకు సానుకూలంగా స్పందించారు. ప్లాస్టిక్ నిర్మూలనకు సహకరిస్తున్న ప్లాస్టిక్ రహిత మెట్‌పల్లి లక్ష్యంగా వ్యాపారస్తులు, ప్రజలు మున్సిపాలిటీకి పూర్తి సహకారం అందించాలని కోరారుహాహానిర్దేశిత గడువు ముగిసిన తర్వాత పట్టణంలో ప్లాస్టిక్ వాడకంపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం తెలిపారు,

# ఇంట్లోనే సముద్ర స్నానం..

3లో

# ఘనంగా ఏఐసిసి అధినేత రాహుల్ గాంధీ 57వ జన్మదిన వేడుకలు




పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణంలోని సింగరేణి మనోవికాస పాఠశాలలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి,మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భారత దేశంలో ఎన్నడు లేని విధంగా బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీ, అవినీతిని ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని లోక్ సభలో నిరంతరం రాహుల్ గాంధీ ప్రజల పక్షాన మాట్లాడటం భారత దేశ ప్రజలకు సంతోషం అని వారు కొనియాడారు. ప్రజల కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని గుర్తుచేశారు.

రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో రాష్ట్రంలో బలోపేతం చేస్తూ రాహుల్ గాంధీ ని రాబోయే రోజుల్లో ప్రధాన మంత్రిగా చేసుకోవడం కోసం ప్రతి ఒక కార్యకర్త కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుకు నడుం కట్టుకొని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు వివరిస్తూ ముందుకు సాగాలి అని వారు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు, కార్మికులకు, సబ్బండ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని వారన్నారు. అనంతరం మనోవికాస పాఠశాల విద్యార్థులకు పండ్లు,పుస్తకాలు,పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ సీనియర్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు,కార్యదర్శులు,పట్టణ మహిళా నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు 24 వ వార్డుల నాయకులు,సోషల్ మీడియా వారియర్స్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక చొరవతోనే ధాన్యం కొనుగోళ్లు విజయవంతం.. కృతజ్ఞతలు తెలిపిన సహకార సంఘాల కార్యదర్శులు

సుల్తానాబాద్, ప్రత్యక్ష సాక్షి

పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా, అత్యంత విజయవంతంగా ముగియడం వెనుక ప్రభుత్వ విప్ , పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు నిరంతర పర్యవేక్షణ, ప్రత్యేక చొరవ ఎంతో ప్రశంసనీయమని సహకార సంఘాల కార్యదర్సులు కొనియాడారు. ఈ సందర్భంగా విజయ రమణారావును ఘనంగా సన్మానించారు, కొనుగోలు కేంద్రాల విజయవంతమైన ముగింపును



పురస్కరించుకుని శుక్రవారం విజయ రమణారావును మర్యాదపూర్వకంగా కలిసి, వారు అందించిన అపారమైన సహకారానికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ధాన్యపు కొనుగోళ్ల ప్రారంభం నుండి ముగింపు వరకు రైతులకు ఎక్కడా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎమ్మెల్యే క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేశారని వారు పేర్కొన్నారు. లారీల కొరత రాకుండా చూడడంలో, మిల్లులకు ధాన్యం సజావుగా చేరేలా చేయడంలో మరియు రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడడంలో ఎమ్మెల్యే చూపిన ప్రత్యేక శ్రద్ధ వల్లే ఈ యాసంగిసీజన్లో కొనుగోళు ఇంత వేగంగా, పారదర్శకంగా ముగిశాయని స్పష్టం చేశారు.

**కార్యదర్శులు, సెంటర్ ఇంచార్జ్‌లకు ప్రత్యేక అభినందనలు..** ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో, క్షేత్రస్థాయిలో ఎండలను సైతం లెక్కచేయకుండా రాత్రింబవళ్లు శ్రమించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులను, కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లను ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు అభినందించడం జరిగింది. ట్యాబ్‌ఎంట్రీలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ, కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరి సేవలను ఈ సందర్భంగాగుర్తుచేసుకున్నారు.రైతు శ్రేయస్సే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తూ, కొనుగోలు కేంద్రాల విజయవంతానికి పూర్తి అండగా నిలిచిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు కు నియోజకవర్గ రైతాంగం, సహకార సంఘాల తరఫున మరొక్కసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సహకార సంఘ అధ్యక్షులు కేశెట్టి విక్రమ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు మదన్ మోహన్, ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి బూరుగు సంతోష్ కుమార్, వల్లకొండ రమేష్ , సి ఈ ఓ లు సురేష్, రవీంద ర్ రెడ్డి, సతీష్, నబియొద్దీన్, దేవేందర్, తిరుపతి పలువురు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు గ్రహీత రామంచ కుమార్‌కు ఘనంగా సన్మానం..





పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల దళిత రత్న అవార్డు అందుకున్న రామంచ కుమార్ కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని మనోవికాస్ స్కూల్ ఆవరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామంచ కుమార్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, సామాజిక సేవా రంగంలో రామంచ కుమార్ చేస్తున్న సేవలకు గుర్తింపుగా దళిత రత్న అవార్డు లభించడం గర్వకారణమని భవిష్యత్తులో కూడా ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పలువురు పాల్గొని రామంచ కుమార్‌కు అభినందనలు తెలిపారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..



డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ ఐక్యత కోసం ఆదర్శవంతమైన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపిస్తున్న యువ నాయకులు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, సామాజిక అసమానతలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం లక్ష్యంగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర చారిత్రాత్మక యాత్ర అని పేర్కొన్నారు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు వేల కిలోమీటర్లు నడిచి దేశ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్న నాయకుడు రాహుల్ గాంధీ అని ఆయన దేశానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణాధ్యక్షుడు పల్లె రాజు , కౌన్సిలర్లు కూతురు ప్రభాకర్ , గుర్రం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గోపతి బానేష్, పట్టణ ఉపాధ్యక్షులు కాసర్ల ప్రకాష్, మంద సృజన , ప్రధాన కార్యదర్శి మేకల సురేందర్, అధికార ప్రతినిధి మాదాసు రాజ్ కుమార్, కార్యదర్శులు పైడాకుల శ్రీనివాస్, భైర మల్లేష్, నర్రా శ్రీనివాస్, మహిళా నాయకులు కొలిపాక దీప, పుష్ప, రాజేశ్వరి, లక్ష్మీ, నాయకులు రాజ్ కుమార్, అలుగుల నాగరాజు, గూడ సత్తయ్య, ఇబ్రాహీం తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

## పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ




సాయి... ప్రత్యక్ష సాక్షి హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను హైదరాబాద్‌లోని గాంధీ భవన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ..దేశ ప్రజల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకుడిగా రాహుల్ గాంధీ నిలుస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ..



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలను జగిత్యాలలో డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సమ్మిళ్ల వాణి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య మాట్లాడుతూ, దేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, సామాజిక న్యాయం మరియు సమాన అవకాశాల కోసం ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతున్నారని కొనియాడారు.

కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ప్రజల సమస్యలపై నిరంతరం గళం విప్పుతూ, సామాన్యుల పక్షాన నిలబడే నాయకత్వం ఆయనదేనని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్త మోహన్, బండ శంకర్, దోమల రాజ్ కుమార్, ముఖేష్ కన్నా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

# ఘనంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

## కేక్ కట్ చేసి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాల యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణ కు కృషి చేస్తున్న గొప్ప నాయ కులు రాహుల్ గాంధీ అని వెల్లడించారు. దేశంలో అణగారిన వర్గాలపై, మహిళల పై, పేద ప్రజలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ, బాధితు లకు అండగా ఉంటూ పార్ల మెంట్ లో గళం విప్పు తున్నారని తెలిపారు.బీజేపీ ప్రభుత్వం ప్రజా స్వామ్య వ్యవస్థలను, రాజ్యాంగ వ్యవస్థలను గుప్పి ట్లో పెట్టుకొని అధికారం తమకే శాశ్వతం అన్నట్లుగా ప్రాంతీ య, జాతీయ పార్టీలను చిల్చుతూ ఇక మాకు ఎదురు లేదు అన్నట్లుగా వ్యవహరి స్తోందని ఆరోపించారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో మాకు ఎదురే లేదు అన్నట్లు వ్యవహరించిన కేసీఆర్ కు ప్రజలు ఏ విధంగా గుణపాఠం చెప్పారో రానున్న ఎన్నికలలో బీజేపీ



పార్టీకి,మోడీ ప్రభుత్వా నికి అదే రీతిలో ప్రజలు గుణపాఠం చెబుతారని వెల్లడించారు. రానున్న లోక్ సభ ఎన్నికలలో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని, రాష్ట్రంలో మరోసారి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ఆ దిశగా ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికునిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పెళ్లిరోజు.... దివ్యాంగులకు అన్నదానం

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణంలోని వికాసం దివ్యాంగుల పునరావాస కేంద్రంలో వీర గొని నగేష్ గౌడ్ నవ్యశ్రీ ల పెళ్లిరోజు సందర్భంగా శుక్రవారం సెంటర్లోని దివ్యాంగులకు చికెన్ బిర్యాని తో భోజనం ఏర్పాటు చేశారు ,సెంటర్లోని దివ్యాంగులు నగేష్ నవ్యశ్రీ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నగేష్ నవ్యశ్రీ ల కూతురు సమన్వి , సెంటర్లోని సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# శ్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించిన ప్రముఖులు

ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ జిల్లాలోని పంతిని గ్రామంలో గల పాఠశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను ఎంపీపీ ఎస్ పంథిని కి ప్రభుత్వ అనుమతి లభించిన ప్రీ ప్రైమరీ తరగతులను రిబ్బన్ కట్ చేసి గ్రామ సర్పంచ్ అర్షనపల్లి శ్రీరామ్ భూపాల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పులి ఆనందం, ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి, మాలతి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యుడు జక్కం కిషన్ మరియు వార్డు సభ్యులు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఏ ఏ పి చైర్మన్ మాధవి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆర్థిక సాధికారతకు శిక్షణలే బలమైన పునాది : కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించేం దుకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని మహిళలు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు (సీఆర్పీలు) తమతో పాటు సమాజ ఆర్థికాభివృద్ధికి దోహదపడాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సూచించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్‌లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఎస్‌బీఐ ఆర్‌సెటీ)లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన 64 మంది కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని (ఫైనాన్షియల్ లిటరసీ అవేర్‌నెస్ ప్రోగ్రామ్) జిల్లా కలెక్టర్ సందర్శించారు.

ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహణ, లక్ష్యాలు, అందిస్తున్న అంశాలపై వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల సభ్యుల్లో డిజిటల్ లావాదేవీలు, నగదు రహిత చెల్లింపులు, సైబర్ నేరాల నివారణ, బ్యాంకింగ్ సేవల వినియోగం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల బీమా పథకాలపై సీఆర్పీలకు సమగ్ర




అవగాహన కల్పిస్తున్నట్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మరియు ఎస్‌బీఐ ఆర్‌సెటీ ఇన్‌చార్జి డైరెక్టర్ మహేందర్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామ స్థాయిలో మహిళా సంఘాల సభ్యులకు సమర్థవంతంగా చేరవేసి ఆర్థిక అక్షరాస్యతను మరింత విస్తరించాల్సిన బాధ్యత సీఆర్పీలపై ఉందన్నారు.

# ఇంట్లోనే సముద్ర స్నానం



ఏడాదికి ఒక్కసారైనా సముద్ర స్నానం చేయాలని పెద్దలు అంటుంటారు. శాస్త్రపరంగా ఎలా ఉన్నా.. సైన్స్ పరంగా మాత్రం సాగర స్నానంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, సముద్ర స్నానం వీలుకానివాళ్లు.. ఇంట్లో నీటిలోనే కొద్దిగా ఉప్పును కలుపుకోవాలని సలహా ఇస్తున్నారు. 'ఉప్పు నీటి' స్నానం.. ఆరోగ్యానికి అనేక విధాలుగా మంచిదని అంటున్నారు.

జోర్డాన్ సరిహద్దులో ఉండే డెడ్‌సీ (మృత సముద్రం) సందర్శనకు ఏటా లక్షలమంది పర్యాటకులు తరలివస్తుంటారు. లవణీయత (ఉప్పు శాతం) అత్యధికంగా ఉండే ఈ సముద్రపు నీటితో స్నానం చేస్తే.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అనేక పరిశోధనల్లోనూ తేలింది. మరి.. ఇలాంటి ప్రయోజనాలే ఇంట్లోనే పొందాలంటే.. నీటిలో కొద్దిగా ఉప్పు కలుపుకొంటే చాలు. మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం వంటి అనేక ఖనిజాలతో నిండి ఉండే ఉప్పు.. శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల చర్మంపై ఉండే మృతకణాలు పూర్తిగా తొలగిపోతాయి. వేసవిలో చెమట అధికంగా పడుతుంది. దీనివల్ల రింగ్‌వార్మ్, దురద లాంటి చర్మ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. ఉప్పు నీటితో స్నానం.. చర్మ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఉప్పులో ఉండే యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు.. ఇన్ఫెక్షన్ల నుంచి చర్మాన్ని కాపాడతాయి. చర్మాన్ని మరింత ప్రకాశవంతంగా మారుస్తాయి. కీళ్ల నొప్పులు, వెన్నునొప్పుల నుంచి ఉప్పునీటి స్నానం ఉపశమనం కలిగిస్తుంది. గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి స్నానం చేస్తే.. వాపులు కూడా తగ్గుతాయి. ప్రతిరోజూ స్నానం చేసే నీటిలో చిటికెడు ఉప్పును కలిపేస్తే.. అలసట, ఒత్తిడి దూరం అవుతుంది. శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది.

శరీరంలో మంట, దురద, వాపు వంటి సమస్యలను తగ్గించడంలోనూ ఉప్పునీటి స్నానం సాయపడుతుంది.

# స్లిమ్‌గా..స్టైలిష్‌గా..



ఒకప్పుడు కేవలం కాల్స్ చేయడానికి, మెసేజ్‌లు పంపడం కోసమే ఫోన్ వాడేవాళ్లం. ఇప్పుడు.. అదే ఫోన్ కంటెంట్ సృష్టిస్తున్నది. మన పనులన్నీ చకచకా చేసేస్తున్నది. మన రోజువారీ జీవితాన్ని ప్రపంచంతో ముడివేస్తున్నది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ రాకతో ఈ బంధం మరింత బలపడింది. ఈ క్రమంలో సామ్‌సంగ్ తీసుకొస్తున్న గెలాక్సీ ఎస్25 ఎడ్జ్ 'ఫోన్ అంటే ఇది' అనిపించేలా చేస్తున్నది. సరికొత్త ఏఐ ఇముడ్చుకున్న ఈ స్మార్ట్‌ఫోన్.. వ్యక్తిగత సహాయకుడిగా మారిపోతున్నది. ఇక డిజైనింగ్ విషయానికి వస్తే స్లిమ్‌లుక్‌తో ట్కస్టైలిష్‌గా కనువిందు చేస్తున్నది. ఈ ఫోన్ మందం కేవలం 5.85 మిల్లీమీటర్లు మాత్రమే. ఇందులో చెప్పుకోదగిన మరో అప్‌డేట్.. 200 మెగాపిక్సెల్ కెమెరా! గెలాక్సీ ఏఐ సాయంతో ఈ కెమెరా ప్రతి దృశ్యాన్ని అద్భుతంగా మార్చేయగలదు. మీరు తీసిన ఫొటోలను చక్కని స్టోరీలా మార్చేస్తుంది కూడా! ఏదైనా పెళ్లికి వెళ్లినప్పుడు ఓ పది ఫొటోలు తీశారే అనుకోండి.. వాటన్నిటినీ కలిపి చక్కని స్టోరీ రీల్ చేసేస్తుంది. ఈ కెమెరాతో 8%ఖ% వీడియోలు తీయొచ్చు. ఇక ఇతర స్పెసిఫికేషన్స్ విషయానికొస్తే.. స్లిమ్ ఫోన్ బరువు 163 గ్రాములు. ఫ్లాట్-ఫ్రేమ్ డిజైన్‌తో ముస్తాబయ్యింది. స్క్రీన్ పొడవు 6.7 అంగుళాలు. అమెలెడ్ డిస్‌ప్లే, గొరిల్లా గ్లాస్ సెరామిక్ 2 ప్రొటెక్షన్‌తో దృఢంగా తయారైంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్ ప్రాసెసర్, 12 జీబీ రామ్, 512 జీబీ స్టోరేజీతో ఇతర స్పెసిఫికేషన్లు! 3,900 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఫొటోగ్రఫీ లవర్స్, టెకీలకు ఇది చక్కని ఎంపిక. దీని అంచనా ధర: రూ.79,999.



# పీసీవోఎస్ ఉన్న మహిళలు తప్పనిసరిగా పాటించాల్సిన డైట్..

పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీవోఎస్).. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది మహిళలు ప్రస్తుతం ఈ వ్యాధితో బాధపడుతున్నారు. పీసీవోఎస్ వచ్చిన మహిళల్లో రుతుక్రమం సరిగ్గా ఉండదు. శరీరంలో ఆండ్రోజన్ స్థాయిలు పెరిగిపోతాయి. సంతాన లోపం సమస్య ఏర్పడుతుంది. అధికంగా బరువు పెరుగుతారు. మొటిమలు ఏర్పడుతాయి. ఇన్సులిన్ నిరోధకత ఏర్పడి టైప్ 2 డయాబెటిస్ వస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 10 మంది మహిళల్లో ఒకరు పీసీవోఎస్ సమస్యతో బాధపడుతున్నారు. అయితే ఈ సమస్య వచ్చిన వారు కచ్చితంగా డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే పీసీవోఎస్‌ను తగ్గించుకునేందుకు జీవన విధానం కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రధానంగా తీసుకునే ఆహారంలో అనేక మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది.


ఒత్తిడిని తగ్గించుకోవాలి..: పీసీవోఎస్ ఉన్న మహిళలు శారీరక శ్రమ జరిగేలా చూసుకోవాలి. అలా లేకపోతే రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ అయినా చేయాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. అందుకు గాను యోగా, ధ్యానం ఎంతగానో సహాయం చేస్తాయి. పచ్చని ప్రకృతిలో రోజూ కాసేపు గడపడం, పుస్తకాలు చదవడం, మనస్సుకు నచ్చిన సంగీతాన్ని వినడం వల్ల కూడా ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయి.

అలాగే రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించాలి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో నిద్ర ముఖ్య పాత్ర పోషిస్తుంది. కనుక రోజుకు తప్పనిసరిగా 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం. అలాగే డాక్టర్ సూచన మేరకు ఐనోసిటోల్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ డి సప్లిమెంట్లను వాడాలి. ఇవి ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ రాకుండా చూస్తాయి. అలాగే హార్మోన్లు సమతుల్యంలో ఉండేలా చేస్తాయి. నేషనల్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ చెబుతున్న ప్రకారం పీసీవోఎస్ వచ్చిన మహిళలు అందరికీ కూడా ఒకేలాంటి మెడిసిన్లను వాడాల్సిన అవసరం ఉండదు. మహిళను బట్టి, ఆమె ఆరోగ్య పరిస్థితులను బట్టి భిన్న రకాల మందులను వాడాల్సి ఉంటుంది.

ఈ ఆహారాలను తినాలి..: సరైన ఆహారం తీసుకుంటూ డైట్ పాటిస్తే షుగర్ లెవల్స్‌ను పెరగకుండా చూసుకోవచ్చు. శరీరంలో వాపులు కూడా తగ్గుతాయి. హార్మోన్లు సమతుల్యంలో ఉంటాయి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో ఇన్సులిన్ నిరోధకత సహజంగానే చాలా మందిలో అధికంగా ఉంటుంది. అందువల్ల ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు గాను షుగర్ తక్కువగా ఉండే ఆహారాలను, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తినాలి. తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ ఉండే ఆహారాలను తినాలి. ఓట్స్, కినోవా, బ్రౌన్ రైస్‌ను తినాలి. రీఫైన్ చేయబడిన ఆహారాలను తినడం మానేయాలి. దీంతో ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకో వచ్చు. అధిక బరువు తగ్గుతారు. డయాబెటిస్ రాకుండా ఉంటుంది. పీసీవోఎస్ సమస్య నుంచి బయట పడవచ్చు.

ప్రోటీన్లు ముఖ్యం..: ప్రోటీన్లు ఎక్కువగా ఉండే కోడిగుడ్లు, తోఫు, పప్పు దినుసులను, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే అవకాడో, నట్స్, సీడ్స్, ఆలివ్ ఆయిల్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే పీసీవోఎస్ ఉన్న మహిళలకు మేలు జరుగుతుంది. చక్కెర అధికంగా ఉండే ఆహారాలను తినడం మానేయాలి. ఖర్జూరాలను తినవచ్చు. పాలకూర, పియర్స్ పండ్లు, నారింజ వంటి వాటిని తింటుండాలి. పాలు, పాల ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. ఇలా ఆహారంలో పలు మార్పులు చేసుకుంటూ రోజూ వ్యాయామం చేస్తూ అన్ని జాగ్రత్తలను పాటించడంతోపాటు డాక్టర్లు ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడుతుంటే పీసీవోఎస్ సమస్య నుంచి మహిళలు సులభంగా బయట పడతారు. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

# అన్ని రోగాలకూ ఒకటే ఫార్ములా!



ఉద్యోగ లక్ష్యాలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు.. సగటు జీవిపై మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. దీర్ఘకాలంలో నిద్రలేమి, గుండె సంబంధ రోగాలతోపాటు ఇతర అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయి. ఇప్పటికే కొవిడ్ మహమ్మారి వల్ల ఊపిరితిత్తులు ఉక్కిరిబిక్కిరయ్యాయి. ఫలితంగా, చాలామందిని శ్వాస, ఉదర సంబంధ సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఈ సమస్యలన్నిటికీ '4 %- 7 -% 8 బ్రీతింగ్ టెక్నిక్'తో చెక్ పెట్టేయొచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఇలా చేస్తే చాలు..: ఈ బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ చేయడం చాలా సులభం. ముందుగా నాలుగు సెకన్ల పాటు ముక్కు ద్వారా శ్వాసను లోపలికి పీల్చుకోవాలి. ఆ తరువాత ఏడు సెకన్ల పాటు శ్వాసను నిలిపివేయాలి. ఆ తరువాత 8 సెకన్ల పాటు శ్వాసను మెల్లగా బయటికి వదలాలి. ఇలా.. రెండు నుంచి నాలుగు సార్లు రిపీట్ చేస్తే సరిపోతుంది.

ఎన్నో లాభాలు..: 4-7-8 బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ టెక్నిక్‌ను ఫాలో అవ్వడం ద్వారా శ్వాసపై ధ్యాస పెరుగుతుంది. దాంతో, ఆలోచనలు అదుపులో ఉండి.. మానసిక ఒత్తిడి దూరం అవుతుంది. ప్రతిరోజూ ఐదు నిమిషాలపాటు ఈ ఫార్ములాను ఫాలో అయితే.. మనసు ప్రశాంతంగా మారుతుంది. ఈ విషయం.. బ్రెయిన్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైంది. శరీరంలో కార్టిసాల్ స్థాయిలను తగ్గించడంలో '4-7-8 ఫార్ములా' సాయపడుతుంది. ఫలితంగా, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. నిద్రలేమి దూరం అవుతుంది. ఈ ఫార్ములాతో శరీరం పూర్తిగా రిలాక్సయి.. నిద్ర నాణ్యత పెరుగుతుంది. బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తాయని అనేక ఫిజియోలాజికల్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. అందులోనూ '4-7-8 ఫార్ములా' హృదయ స్పందనలను కంట్రోల్‌లో ఉంచుతుంది. రక్తపోటును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫలితంగా, హృద్రోగ సమస్యలను దూరం చేస్తుంది. '4-7-8 ఫార్ములా'ను రెగ్యులర్‌గా ఫాలో అయ్యేవారిలో ఆక్సిజన్ స్థాయిలు పెరుగుతాయి. దీంతో ఊపిరితిత్తులపై భారం తగ్గి.. శ్వాసకోశ సమస్యలూ తగ్గుముఖం పడుతాయి.ఎప్పుడూ ఆందోళనగా ఉంటున్నారా? అయితే, '4-7-8 ఫార్ములా'ను ప్రయత్నించాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఎక్సర్‌సైజ్ శ్వాసను నియంత్రించడంతోపాటు ఆందోళన లక్షణాలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

## ఈ ప్రయోజనాల గురించి తెలిస్తే..

# రెడ్ రైస్‌ను తినడం వెంటనే మొదలు పెడతారు..!



దక్షిణ భారతదేశంతోపాటు ఆసియాలోని అనేక దేశాలకు అన్నమే ప్రధాన ఆహారంగా మారిందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే బియ్యంతో అనేక రకాల వంటకాలను కూడా చేసి తింటుంటారు. అయితే ప్రస్తుతం మారిన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య ప్రమాణాల దృష్ట్యా తెల్ల బియ్యం తినకూడదని, బ్రౌన్ రైస్‌ను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అందులో భాగంగానే చాలా మంది బ్రౌన్ రైస్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. బ్రౌన్ రైస్‌ను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే బ్రౌన్ రైస్ మాత్రమే కాకుండా మరో రైస్ వెరైటీ కూడా ప్రస్తుతం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అదే రెడ్ రైస్. ఇది మదురు ఎరుపు రంగులో ఉంటుంది. చూసేందుకు అంతగా ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ రైస్‌ను తింటే బోలెడు ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అధిక బరువు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే రెడ్ రైస్‌కు ఆ రంగు వచ్చింది. ఆంథో సయనిన్స్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి బెర్రీ పండ్లతోపాటు ఎరుపు రంగు ఆహారాల్లో అధికంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌తో పోలిస్తే రెడ్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. ఈ ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారంపై నియంత్రణ ఏర్పడుతుంది. ఆహారం అధికంగా తినకుండా ఉంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..: ఇతర రైస్ వెరైటీలతో పోలిస్తే రెడ్ రైస్ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువ. ఈ అందువల్ల ఈ రైస్‌ను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ రైస్‌ను నిరభ్యంతరంగా తినవచ్చు. పైగా ఈ రైస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి రెడ్ రైస్ ఎంతో మేలు చేస్తుంది. రెడ్‌రైస్‌లో అధికంగా ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

వాపులు, నొప్పులు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో అనేక మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ రైస్‌లో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ఈ రైస్‌లో మాంగనీస్, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. కండరాలకు ప్రశాంతత లభిస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రెడ్ రైస్‌లో ఉండే ఫాస్ఫరస్ ఎముకలను బలంగా మారుస్తుంది. జింక్ కూడా ఈ రైస్‌లో అధికంగానే ఉంటుంది. ఇది ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. రెడ్ రైస్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ రైస్‌ను తింటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా రెడ్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# మెట్‌పల్లిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో శుక్రవారం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వడి నర్సింగరావు గారి ఆదేశాల మేరకు జువాడి భవన్‌లో పట్టణ అధ్యక్షుడు రైసుద్దీన్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదినహొహొవేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది..

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రైసోద్దీన్ మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకార నవీన్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా రాహుల్ గాంధీ జన్మదిన సంబురాలు

## వేడుకల్లో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్



(ప్రత్యక్ష సాక్షి, కోరుట్ల)

కేక్ కట్ చేసి రాహూల్ గాంధీ జన్మదిన సంబురాలు అంగరంగ వైభవంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ హాజరయ్యారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు గృహం జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు రాహూల్ గాంధీ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ విచ్చేసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కాబోయే రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తి గా భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్లు తోట గంగాధర్, చిట్యాల లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ సభ్యులు బొద్దురి సతీష్, నాయకులు ఎంబేరి సత్యనారాయణ, గుంటుక ప్రసాద్, దాసరి రాజశేఖర్, నజ్జు రిజ్వాన్ పాషా, సంఘ లింగం, జిందం లక్ష్మీనారాయణ, ఎడ్ల రమేష్, ఏఆర్ అక్బర్, ఎతిరాజం నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సమస్యల పరిష్కారానికి సీపీ గ్రీవెన్స్..

ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

పోలీస్ అధికారులు, సిబ్బంది శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. వరంగల్ రేంజ్ కార్యాలయంలో 3, 4 జోన్ల సిబ్బంది కోసం ఈ కార్యక్రమం చేపట్టారు. పదోన్నతులు, బదిలీలు, క్రమశిక్షణ చర్యలకు సంబంధించి సిబ్బంది నుంచి వచ్చిన 13 దరఖాస్తులను సీపీ స్వయంగా పరిశీలించారు. ఈ సమస్యలను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.






# వాసవి క్లబ్స్ వారి ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు సన్మానం..

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి ఆదేశానుసారం డాన్ టు డస్క్ ప్రోగ్రాంలో భాగంగా సుల్తానాబాద్ వాసవి క్లబ్ ల వారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (బాలికలు) పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరంవాసవి క్వీన్స్ క్లబ్ సుల్తానాబాద్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (బాలురు) పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాతో సన్మానించడం జరిగింది.




ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లిభాస్కర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అల్లంకి లింగమూర్తి, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ కాసం సత్యనారాయణ, జిల్లా ఇంఛార్జి (ఉమెన్ ఎంపవర్మెంట్) బాదం వాణి, జోన్ చైర్మన్ అల్లంకి హరిష్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షులు రామిడి రవీందర్,ప్రధాన కార్యదర్శి సముద్రాల శ్రవణ్ కుమార్,కోశాధికారి పుల్లూరి రమేష్ ఉపాధ్యక్షులు నార్ల శ్రీనివాస్, ఎల్లంకి వైకుంఠం వాసవి వనితా క్వీన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఎల్లంకి విజయ, ప్రధాన కార్యదర్శి నార్ల మాధవి, కోశాధికారి కొమురవెల్లి చంద్రకళ , ఎల్లంకి వాణీ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు..

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఆదివారం జరిగే నీట్ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషన్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో ఈ నెల 21వ తారీకు ఆదివారం జరిగే నీట్ పరీక్ష సంబంధించి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం నిషేధాజ్ఞలు అమలు చేయబడతాయని. ఈ ఉత్తర ప్రకారం పరీక్ష జరిగే 500 మీటర్ల పరిధిలో ప్రజలు గుంపులుగా గుమి కూడటం, సభలు సమావేశాలు ర్యాలీలు ధర్నాలు నిషేధించబడ్డాయని, అలాగే పరీక్షా జరిగే పరిసరా లలో పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని,ఈ ఉత్తర్వులు ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని. ఎవరైనా ఈ ఉత్తరం అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో బడతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# నువా డైమండ్ ఆభరణాల కలెక్షన్ను ఆవిష్కరించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్..

శేరిలింగంపల్లి(ప్రత్యక్ష సాక్షి)

చందానగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తన తాజా న్యాచురల్ డైమండ్ ఆభరణాల కలెక్షన్ 'నువా' ను ఆవిష్కరించింది.ప్రకృతిలో కనిపించే సున్నితమైన ఆకృతులు,నిర్మాణాలు మరియు అందమైన వివరాల నుంచి స్ఫూర్తి పొందిన ఈ కలెక్షన్,ప్రకృతి అద్భుతాలను ఆధునిక విలాసవంతమైన శైలితో మేళవించే ప్రత్యేక ప్రయత్నంగా రూపొందించబడింది. గీతలు,తేనెగూడు నమూనాలు,భూమి సహజంగా సృష్టించిన ఆకృతులు మరియు జీవంతో నిండిన ప్రకృతి డిజైన్ల వంటి తరచుగా మన దృష్టికి అందని సూక్ష్మ అంశాలను ఈ కలెక్షన్ సంబరంగా ప్రతిబింబిస్తుంది. 18 క్యారెట్ మరియు 14 క్యారెట్ బంగారంతో రూపొందించిన ఈ కలెక్షన్లో న్యాచురల్ డైమండ్లు రంగురంగుల రత్నాలు,సిరామిక్ కలర్ ఎనామెలింగ్ మరియు బహువర్ణ రోడియం ఫినిష్ లతో సమన్వయం చేసి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.నిర్మాణ బలాన్ని,సున్నితమైన అందాన్ని సమతుల్యం చేసే ఈ ఆభరణాలు వివిధ సందర్భాలకు అనువుగా ఉండే ఆధునిక మరియు సొగసైన రూపాన్ని అందిస్తాయి.ప్రతి డిజైన్ ప్రకృతి ఆకృతుల వైవిధ్యాన్ని నైపుణ్యపూర్వకమైన హస్తకళ, ప్రవాహమయమైన రూపాలు మరియు సమకాలీన సౌందర్యంతో వ్యక్తపరుస్తుంది.




మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నువా కలెక్షన్ యొక్క ఈ కొత్త ఎడిషన్,న్యాచురల్ డైమండ్స్ ద్వారా ఆధునిక విలాసాన్ని సంబరంగా జరుపుకుంటూ,ప్రకృతి అత్యుత్తమ సృష్టులు మరియు ప్రపంచవ్యాప్త డిజైన్ ప్రభావాలను ప్రతిబింబిస్తుంది. ఈ కలెక్షన్కు బ్రాండ్ అంబాసిడర్గా ప్రముఖ నటి కరీనా కపూర్ ఖాన్ కొనసాగుతున్నారు. ఆమె సహజమైన సొగసు,ఆత్మవిశ్వాసం మరియు కాలాతీత ఆకర్షణ,వ్యక్తిత్వం,ఆధునిక స్త్రీత్వం మరియు శాశ్వత విలాసాన్ని వేడుక చేసుకునే ఈ కలెక్షన్ స్ఫూర్తిని అద్భుతంగా ప్రతిబింబిస్తాయి.

# ఇండ్ల స్థలాల పంపిణీలో ప్రభుత్వం వైఫల్యంతోనే భూపోరాటాలు..

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఇండ్ల స్థలాల పంపిణీలో ప్రభుత్వ వైఫల్యంతోనే పేదలు భూపోరాటాలు నిర్వహిస్తున్నా రని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాకు వామపక్షాల నాయకులు,పెద్ద సంఖ్యలో పేద ప్రజలు, మహిళలు తరలివచ్చారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు హాజరై మాట్లాడుతూ భూపోరాటాల ద్వారా ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకుని దశాబ్దాలుగా నివాసముంటున్న, నిరుపేదలైన ప్రజలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. ఒకవైపు పేదలకు గూడు లేక ఇబ్బంది పడుతుంటే, మరోవైపు విలువైన ప్రభుత్వ భూములు ల్యాండ్ మాఫియా పరం అవుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి హనుమకొండ జిల్లాలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయాలని, లేనిపక్షంలో వామపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం




గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్లస్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్న దని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సిపిఎం జిల్లా నాయ కులు ఎం. చుక్కయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు,కర్రె బిక్షపతి, జి.ప్రభాకర్ రెడ్డి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్నూరు కాపు సంఘం మండల కన్వీనర్‌గా గొట్టం మహేష్..



ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

తెలంగాణ మున్నూరు కాపు సంఘం సుల్తానాబాద్ మండల కన్వీనర్‌గా పట్టణానికి చెందిన గొట్టం మహేష్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కన్వీనర్ పెంట రాజేష్ నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల స్థాయిలో సంఘ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించడంతో పాటు మున్నూరు కాపు సామాజిక వర్గ ఐక్యత, అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన మండల కన్వీనర్ గొట్టం మహేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో మున్నూరు కాపు సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు యువత, విద్యార్థులు, మహిళలను సంఘ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తానని పేర్కొన్నారు.

సామాజిక, విద్యా, ఆర్థిక రంగాల్లో మున్నూరు కాపు వర్గ అభ్యున్నతికి సంఘం ద్వారా నిరంతరం సేవలు అందించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. సంఘం ఆశయాలు, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమిష్టిగా పనిచేస్తూ మండలంలో సంఘానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కన్వీనర్లు, జిల్లా నాయకులు, సంఘ సభ్యులు, శ్రేయోభిలాషులకు గొట్టం మహేష్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, సభ్యులు, యువ నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొని గొట్టం మహేష్‌కు అభినందనలు తెలియజేసి, ఆయన నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు..

# బీసీ హాస్టల్‌ను ఎత్తివేయద్దు బీసీ జేఏసీ డిమాండ్..

(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)

ముకరాంపురంలోని పాఠశాల స్థాయి బీసీ విద్యార్థుల వసతి గృహాన్ని ఎత్తివేసేందుకు అధికారులు కుట్ర పన్నుతున్నారని బీసీ సంఘాల జేఏసీ ఆరోపించారు . ఈరోజు ఆ వసతి గృహాన్ని జేఏసీ నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు , దొగ్గలి శ్రీధర్ , మాదాసు సంజీవ్ , మియాపురం రవీంద్ర చారి లు సందర్శించారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈనెల 15 పాఠశాలలు వసతి గృహాలు ప్రారంభం కాగా ఈ యొక్క పాఠశాల స్థాయి బీసీ వసతి గృహాన్ని అధికారులు ఇప్పటికీ తెరవలేదు బిసి జేఏసీ పక్షాన అధికారులను నిలదీయగా ఇక్కడ విద్యార్థులు రావడంలేదని అందుకే మూసివేసామని చెప్పారు దీనిలో 30 మంది పైగా విద్యార్థులు వసతి గృహంలో ఉండగా వీరిని వసతి గృహానికి రావద్దని అలాగే నూతన అడ్మిషన్లను తీసుకోవడం లేదు నగరంలో బీసీ విద్యార్థుల కోసం పాఠశాల స్థాయిలో ఒక్క వసతి గృహం కూడా మరొకటి లేదు. ప్రస్తుతం ఉన్న ఈ వసతిగృహంలో మంథని లాంటి సుదూర ప్రాంతాల నుండి విద్యార్థులు ఉంటున్నారు అధికారులు నూతన విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం లేదు ఉన్న విద్యార్థులను వేరే వసతి గృహానికి తరలించే ప్రయత్నం చేస్తున్నారు మొత్తానికి ఈ యొక్క వసతి గృహాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తున్నారు పాఠశాల స్థాయి విద్యార్థుల కొరకు ఉన్న ఈ బీసీ వసతి గృహాన్ని తరలించొద్దని ఉన్నత అధికారులను బీసీ జేఏసీ కోరుతుంది



వెంటనే ఈ యొక్క వసతి గృహాన్ని ప్రారంభించి పాత విద్యార్థులను రప్పించి నూతన విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేస్తున్నాం లేని పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతాం . నగరంలో రెండు కళాశాల స్థాయి బీసీ బాలికల వసతి గృహాలకు , కళాశాల స్థాయి బీసీ బాలుర వసతి గృహానికి పూర్తిస్థాయిసంరక్షణాధికారులు లేరు ఇతరసంరక్షణ అధికారులఅదనపు బాధ్యతలు అప్పగించారు ఈ మూడు వసతి గృహాలలో దాదాపు ఒక్కో వసతి గృహంలో 200 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు ఇలా ఇన్చార్జిల వల్ల విద్యార్థు లు ఇబ్బందులకు గురై ప్రమాదం ఉంది వెంటనే పూర్తిస్థాయి సంరక్షణ అధికారులునియమించాలని ఉన్నతాధికారులను బిసి జేఏసీ కోరుతుందని తెలిపారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com